# పందెం

చెల్లూరి సీతారాజేశ్వర రావు

కిషోర్ బాత్‌రూం దగ్గర బ్రష్ చేసుకుంటున్నాడు. "అన్నయ్యా!" అంటూ అతని పదేళ్ళ తమ్ముడు దగ్గరికి వచ్చాడు.

"ఏరా?"

"రాధా వాళ్ళు వచ్చారు"

కిశోర్‌లో విద్యుత్తు చలనం. సంచలనం రాధ రెండురోజుల నుంచి కనబడకపోవడం రెండు యుగాల్లా వుంది. బ్రష్‌తోనే వీధిలోకి వచ్చాడు.

ఎదురింటిముందు ఆటో ఆగి వుంది. పానకాలుగారు సూట్‌కేసు లోపలికి పట్టుకు వెళుతున్నాడు.

రాధని ఎక్కడికి తీసుకెళ్ళాడబ్బా ముసలాడు? కిశోర్ ఆలోచించినా తట్టలేదు. రాధని చూడాలనే కసితో ఇంటికి వెళదామనుకున్నాడు. పానకాలు వున్నాడు. వెధవ ముఖం పెడతాడు అది తనకి డోకు. రాధతో ఫ్రీగా మాట్లాడడానికి వుండదు.

"ఎంతసేపురా ముఖం కడగడం?" విశాలాక్షి కేకకి తుళ్ళిపడ్డాడు.

కాఫీ త్రాగి సిగరెట్ కాల్చుకుంటూ వీధి వరండాలోనే తిష్ఠవేశాడు. రేడియో సిలోన్ హిందీ పాటలు ఇస్తున్నా, అతడి దృష్టి రాధ ఇంటిమీద వుంది. ఒక్కసారి బయటికిరాదేం!

పావుతక్కువ తొమ్మిదికి రాధ కూరలు కోసం బ్యాగ్ తీసుకుని బయలుదేరింది.

అనుసరించాడు.

మార్కెట్ దగ్గరే రాధ క్యాబేజీ బేరం చేస్తోంది. భుజంపై చేయి వేశాడు. "దొరసాని ఎక్కడకెళ్ళినట్లు?"

రాధ సన్నగా నవ్వింది. అంతే. కూరలు కొనడంలో మునిగిపోయింది. ఆమె మాట్లాడకపోవడం మరీ దుర్భరంగా వుంది.

రాధ కూరలుకొని ఒకచోట ఆగింది. "కిశోర్! యిప్పుడో వార్త చెబుతాను. ఎలా ఫీలవుతావు?"

"ముందర ఏమిటో చెప్పు"

చెప్పింది.

కిశోర్‌లో చీకటి. కారుచీకటి. "నువ్వు ఒప్పుకున్నావా?"

"పెళ్ళిళ్ళలో ఆడవారికి మిక్కిలి స్వేచ్ఛ ఎక్కడుంది. నాన్నగారు కోరిన సంబంధం. అంతస్థు వారికి వున్నాయి. ఒప్పుకోమని బలవంతం పెటారు. అంగీకరించక తప్పలేదు"

"మన విషయం చెప్పద్దూ"

"భయపడ్డాను"

"ఎప్పుడు పెళ్ళి?"

"నాలుగునెలల వ్యవధి వుంది. తాంబూలాలు పుచ్చుకున్నారు"

రాధ, తను ప్రేమించిన రాధ, మనసిచ్చిన రాధ—పరాయిదై పోతోంది. దూరం పెరిగిపోతోంది. ప్రేమ అబద్ధం. తమ పరిచయం అబద్ధం, స్నేహం అబద్ధం.

"దట్సాల్" ఆమెకేసి చూడకుండ నడిచాడు.

"కిశోర్" పిలిచింది. ఇంకా ఏదో చెప్పాలన్న తపన ఆమెలో వుంది. కిశోర్ విని పించుకోలేదు.

ఈ మలుపులో పిలుపులెందుకు!

రాధ నిట్టూర్పు విడిచింది.

* * *

రాధ కాలేజీకి బయలుదేరింది. పానకాలు ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. కూతుర్ని ఆగమని సైగచేశాడు. ఫోన్‌లో మాట్లాడి రాధ దగ్గరికి వచ్చాడు.

"మీ మావగారు పుత్తరం రాశారు. భార్గవ యిక్కడి కాలేజీలో చేరాట్ట. అడ్రస్ రాశారు. మీ కాలేజి అనుకుంటా. కనిపించాడా?"

"లేదండీ!"

"రేపు నీ పుట్టిన రోజుకదా! పిలుస్తాను. నీకు కనబడితే నువ్వుకూడ చెప్పు!"

"అలాగే నాన్నగారూ!"

రాధ సిటీబస్‌లో కాలేజీకి చేరుకుంది. భార్గవకోసం ట్రయ్‌చేసింది. కనిపించలేదు. క్యాంటిన్‌లో కిశోర్ కనిపించాడు. ఆమెని చూసి ముఖం తిప్పుకున్నాడు.

"క్లాసు లేదా కిశోర్!" పలకరించింది.

మూల్గాడు అదోలా.

"రేపు నా పుట్టినరోజు పార్టీకిరా!"

"సారీ! యింకా ఎందుకు?" రివ్వున అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

పెళ్ళికి అంగీకరించిందని కిశోర్ కోపం. ఆ పరిస్థితిలో ఎవరేం చెయ్యగలరు? నాన్నగారు రిటైరైపోయారు. అన్నయ్యలు ఇంటి

రాధ కిశోర్ మాట్లాడుకోకపోవడంవల్ల, భార్గవ రాధ దగ్గరకి రాకపోవడం వల్ల ఎవరెవరో, ఎవరిస్థానం ఏదో బయటపడలేదు భార్గవకూడ రాధ నాభార్య అని చెప్పలేకపోయాడు చెంపదెబ్బ కొట్టిందావెళ. కిశోర్ ఎగతాళిచేస్తాడని చెప్పలేదు కిశోర్, భార్గవ పార్కుకి పోయారు



ముఖం చూడరు. తన తర్వాత యింకా చెల్లి వుంది. వున్నదంతా తనపెళ్ళికే ఖర్చుచేస్తే ఎలా?

భార్గవ తండ్రికి, నాన్నగారికి స్నేహం. కట్నం లేకుండా తనని అంగీకరించారు. కిశోర్ అంటే తనకి యిష్టమే. కాని పరిస్థితులు వేరుగా వున్నాయి; వ్యతిరేకంగా వున్నాయి.

మర్నాడు ఆదివారం. లంచ్‌కి భార్గవ వచ్చాడు. కాబోయే అల్లుడ్ని సాదరంగా ఆహ్వానించాడు పానకాలు;

కుశల ప్రశ్నలయినాయి.

రాధకి నైలాక్స్ చీరె, వుంగరం తెచ్చాడు భార్గవ.

భోజనంకాగానే పానకాలు పనుందని బయటికి వెళ్ళిపోయాడు.

"ఎండలో ఏం వెళతారు; కాస్సేపు విశ్రాంతి తీసుకోండి" రాధ అన్నది.

"మీకు యిబ్బందేమో,"

"అదేం లేదు"

రాధ తన గదికి తీసుకువెళ్ళింది. భార్గవ సిగరెట్ కాలుస్తూ సోఫాలో కూర్చున్నాడు.

"కొత్త చీర కట్టుకోలేదేం;"

"ఎండవేళకదా చిరాగ్గా వుంటుంది".

"పెళ్ళి ఎప్పుడనుకుంటున్నారు మీవాళ్ళు;"

"నాకు తెలియదు"

"ఆసక్తి లేదనుకోవచ్చా;"

భార్గవని సూటిగా చూడడానికి భయపడింది. అతడివి ఎక్స్‌రే కళ్ళు. చకచకా శల్య పరీక్ష చేస్తాయి.

"అబ్బే..." నసిగింది.

రాధలో ఏవిధమైన సిగ్గు కనబడకపోవడం ఆశ్చర్యం కలిగించింది. అంతా యాంత్రికంగా వుంది. తెచ్చిపెట్టుకున్న మర్యాదలా వుంది. మూడుముళ్ళతో ముందుకు సాగాల్సిన వాళ్ళం.

అతడి దృష్టి కిటికీపైపడింది. అందులో నుంచి ఎదురిల్లు కనిపిస్తోంది. అక్కడ వీక్షిస్తున్న కళ్ళు మగకళ్ళు.

"కిటికీలో నుంచి మంచిగాలేస్తుంది. అవునా;"

రాధ వులిక్కిపడింది. కొరడాతో కొట్టినట్టయింది. మరో గంటకూర్చుని భార్గవ వెళ్ళిపోయాడు.

కాలేజీలో ఎలక్షన్లు వచ్చాయి. ప్రెసిడెంట్‌షిప్‌కోసం భార్గవ, కిశోర్ పోటీచేశారు.

కాలేజీలో ఎలక్షన్ల వేడి అందుకుంది. గోడలన్నీ ఖరాబు అయ్యాయి. కరపత్రాలలో లెక్కలేనన్ని వాగ్దానాలు. మీటింగులు. మైకులతో అభ్యర్థులు అదరకొట్టేస్తున్నారు.

ప్రెసిడెంటుని డైరెక్టుగా ఎన్నుకోడానికి లేదు. అన్ని తరగతులకి ముందర ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఆ ప్రతినిధులు ప్రెసిడెంటును ఎన్నుకుంటారు. కిశోర్, భార్గవ ప్రతీ క్లాసుకి తమ అభ్యర్థులను నిలబెట్టారు.

ఇదరు వెండి చెంచాలవారే! డబ్బు నీళ్ళ /ంటే వేగంగా ఖర్చు చేస్తున్నారు. మొత్తం వలభయి ఒక్క స్థానాలు.

మధ్యాహ్నం ఒంటి గంటకి ప్రతినిధుల ఎన్నిక పూర్తయింది. మరోగంటలో ఫలితాలు తెల్పినాయి. కిశోర్ నిలబెట్టిన వాళ్ళలో ఇరవై ఇద్దరు నెగ్గారు.

ప్రెసిడెంటు ఎన్నిక అయిదింటికి జరుగుతుంది.

భార్గవకి మతిలేదు. ఓటమి స్వీకరించాల్సి వస్తోంది. చివరి ప్రయత్నంగా అవతలి పక్షం లోని అభ్యర్థులను కొనడానికి మనుషులను పంపాడు.

రూంలో అశాంతిగా తిరుగుతున్నాడు ఒంటరిగా. స్కూటర్ ఆగింది. కిశోర్‌ని చూసి ఆశ్చర్యపోయాడు. తేరుకుని "రండి....రండి" పిలిచాడు.

"ప్రెసిడెంట్‌షిప్ మీకు కావాలా?" కిశోర్ అడిగాడు.

"కావాలంటే వస్తుందా?"

"మీరు 'వూ' అంటే చాలు. మీ కోసం తప్పుకుంటాను"

"మీరెందుకు చేయాలి"

"స్నేహం కోసం"

"ఏం కావాలి ప్రతిఫలం?"

"స్నేహం త్యాగం చేసే సమయం వస్తే మీరు కూడా త్యాగం చెయ్యండి"

"ఓ....కె"

భార్గవ స్టూడెంటు యూనియన్ ప్రెసిడెంటయిపోయాడు.

పాలు నీళ్ళలా కిశోర్ భార్గవ కలసిపోయారు. ఇద్దరిదీ ఒకే మాట. ఒకే బాట.

ఓరోజు సాయంత్రం కాలేజీ వదిలాక ...

రాధ సైన్సు లాబ్‌నుంచి ఒంటరిగా వెళుతోంది. భార్గవ కిశోర్ వెనకాల వున్నారు. ఆమె తన భార్యని ఎవరికీ చెప్పలేదు.

"భార్గవా....ఆ అందాల సుందరి జడనుంచి గులాబీ తస్కరించగలవా?" కిశోర్ అన్నాడు.

"వై నాట్"

"నువ్వు చెయ్యలేవు"

"పందెం"

"ఎంత రెండు వేలు"

ఇదరూ ఒప్పుకున్నారు. భార్గవ రాధ దగ్గరగా పోయి ఆమె జడలోని గులాబీ లాగేడు.

రాధ చెంపలు ఛళ్ మనిపించింది.

ఆపరేషన్ సక్సెస్ బట్ కేస్ ఫెయిల్యూర్

ఆడది....కాబోయే అర్థాంగికొట్టింది. భార్గవ తమాయించుకోలేక పోయాడు. వెంటనే వారి ఇంటికి వెళ్ళాడు. రాధ తన గదిలో శూన్యం లోకి చూస్తోంది.



పళ్ళు

"ఒరేయ్ రంగన్నా? పొద్దున్నే తీరిగ్గా కూర్చుని ఏం చేస్తున్నావు! పెద్ద గుర్రానికి పళ్ళు తోముతున్నావా?" కోపంగా అడిగింది తాయారమ్మ.

"లేదమ్మగోరు.... పెద్ద బాబుగారి కట్టుడుపళ్ళు తోముతున్నా...." చెప్పాడు రంగన్న.

—పి వి.ఎస్.ఎస్. ప్రసాద్ (భీమునిపట్నం)

"కాబోయే భర్తను నేను. మరిచిపోయావా"

"అయితే మాత్రం రోడుమీద ఆ వెకిలి చేష్టలు ఏమిటి? ఇవాళ మీరు? రేపు మరొకడు లాగుతాడు"

అమె వివరణ నచ్చలేదు. మనస్సు కాలిపోతోంది. రాధ జ్యూస్ ఇస్తున్నా, త్రాగలేదు. ఆగలేదు.

* * *

ఈ సంఘటన భార్గవ. కిశోర్‌ల స్నేహానికి అన్యాయం చేయలేదు. ఆడదాని చేతి దెబ్బే నయం మనసు దెబ్బకంటే అన్నాడు కిశోర్.

"ఏం గురూ........అలాంటి దబ్బ రుచి చూశావా?"

తలూపాడు.

"ఎవరా అమ్మడు?"


"పేర్లు ఎందుకులే. ఆడవారిపేరనమ్మ కూడదు ఇదీ నా ప్రిన్సిపల్."

చెప్పమని బలవంతం చెయ్యలేదు. కాని భార్గవకి ఎవరో తెల్సుకోవాలనిపించింది.

ఓ నెల గడిచింది.

దాధ కిశోర్ మాట్లాడుకోక పోవడం వల్ల భార్గవ రాధ దగ్గరికిరాకపోవడంవల్ల ఎవరెవరో ఎవరిస్థానం ఏదో బయటపడలేదు. భార్గవ

వంట —ఎవిఎమ్





**చిట్కా**

సుందరం ఇంటికెళ్ళాడు సుధాకర్.

"మావాడికి పొద్దున్నే లేచే అలవాటు లేదుకదా, వాడ్ని ఎలామార్చారు?" ఆశ్చర్యంగా అడిగాడు అతని భార్య సునీతని.

"ఏంలేదు, రాత్రి పడుకోబోయేముందు ఆయన తలగడక్రింద బిస్కెట్‌పాకెట్ పెడతాను. తెల్లారగానే మా కుక్కను వదుల్తాను" చెప్పింది సునీత.

—డి. సీతాదేవి (తెనాలి)

కూడ రాధ నా భార్య అని చెప్పలేకపోయాడు. చెంపదెబ్బ కొట్టిందామె.

కిశోర్ ఎగతాళి చేస్తాడని చెప్పలేదు.

ఓ సాయంత్రం కిశోర్, భార్గవ పార్కుకి పోయారు. సాయంత సమయం చల్లటి గాలి వీస్తోంది.

రాధ చెల్లెలుతో వచ్చింది.

ఆమెని చూడగానే భార్గవకి ఒకటనిపించింది. పందెంకటికొట్టించాడుకిశోర్. తనుకూడా అలాగే చేస్తే బదులు తీరు కున్నట్లవుతుంది.

రాధ చెల్లెలు బావగారు అని చూపింది.

"ష్.... మాటాడక" రాధ కసురుకుంది.

భార్గవ వేరుశెనగలు కొన్నాడు. "కిశోర్! నీ ధైర్యసాహసాలు పరీక్షించాలనుకుంటున్నాను"

"నిరభ్యంతరంగా"

"రాధ కనిపిస్తోంది కదూ!"

"పున్నాగచెట్టు దగ్గర వుంది. ఆమె చెల్లెలు ఎక్కడికో పోతోంది"

"సాప్. నువ్వు రాధ దగ్గరికి పోయి ముద్దు పెట్టుకోవాలి. పందెం ఎంతయినా సరే"

"అలాగే. రూపాయలు వద్దు. నేనుకోరినది"

"గ్రాంటెడ్. రాధ కొట్టినా, కసరుకున్నా బహుమతిపోతుంది. జ్ఞాపకముంచుకో"

"సరే"

కిశోర్ లేచాడు. అలజడిగా వున్న ధైర్యం తెచ్చుకున్నాడు. ఆమె దగ్గరికి పోయి కూర్చున్నాడు.

కిశోర్ రావడం వింతగా వుంది ఆమెకి. కొంత సంతోషంగానూ వుంది. భార్గవ కూడ వచ్చి కూర్చోరాదా? పిలవరాదా? అంత కోపం దేనికి? పెళ్ళి కాకముందే ఇలా వున్నాడు, పెళ్ళయ్యాక ఇంకఎంత అందంగా ఉంటాడో?

కిశోర్ ఎడంచేత్తో రాధని దగ్గరికి లాక్కుని ముద్దు పెట్టుకున్నాడు చెక్కిలిమీద.

"పార్డన్"

"ఏమిటి కిశోర్? భార్గవ ఎదురుకుండానా? అతడు నాకు కాబోయే భర్త" రాధ ప్రశాంతంగా అంది,

కిశోర్ ఆశ్చర్యంతో లేచాడు. భార్గవ దగ్గరికి వెళ్ళాడు.

"వెల్‌డన్" భార్గవ ఆప్యాయంగా భుజం చరిచాడు. "ఏం కావాలి?"

"కోరుకోనా"

"కాదంటావేమో"

"మాట తప్పను"

కిశోర్ సందేహించాడు.

"నీకు రాధ కావాలి. అవునా కిశోర్?"

"నీకు ఎలా తెల్సు?"

"తెల్సుకోవాలనిపించింది. మొన్న నా రూంలో పర్స్ పడేసుకున్నావు. అందులోరాధ ఫొటో వుంది. నాకు కథ తెల్సిపోయింది. మొదటిసారి రాధ ఇంటికి వచ్చినపుడు కిటికీలో నుంచి నువ్వు కనిపించావు. అది మొదటి పాయింటు.

"రెండో విషయం. ప్రెసిడెంటుగా నేను నెగ్గిన విషయం రాధ ఎక్కడా చెప్పలేదు. నువ్వు త్యాగం చేశావనే బాగా వాయించింది.

"మీ ప్రేమకథ కాలేజీకి నేనురాగానే చెప్పవల్సింది. మన పెళ్ళి తాంబూలం మీ ప్రేమకి తెరపడింది" భార్గవ ఆగి సిగరెట్ వెలిగించుకున్నాడు.

"పెద్దల నిర్ణయాలు తప్పనిసరిగా భావించక్కర్లేదు. రాధ చెప్పలేనపుడు నువ్వే తెగించాల్సింది కిశోర్"

"పరీక్ష లయ్యాక చెబుదామనుకుంటున్నా. పానకాలుగారు తొందరపడతారనుకోలేదు"

"వారందరికి నేను నచ్చచెపుతాను. ఒప్పుకుంటే వెల్ అండ్ గుడ్. లేదా నేను రిజిస్టర్ మ్యారేజి జరిపించేస్తాను. అభ్యంతరమా?"

"నాకేం లేదు" అన్నాడు కిశోర్,

"నాకూ..."

"సరే నేను తప్పుకుంటున్నా. తర్వాత జతగా జంటగా రండి" భార్గవ లేచాడు.

కిశోర్, రాధ మిగిలారు. ❋

కండిషన్ —రవీంద్ర

